విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ధనియాలపేట న్యూకాలనీ 1టౌన్ పోలీస్‌ల కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర-గుడివాడ : ఎస్పీ ఆదేశాలనుసారం, గుడివాడ డీఎస్పి సూచనల మేరకు గుడివాడ పట్టణ వన్ టౌన్ సిఐ కె.ఇంద్రశ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ధనియాల పేట న్యూ కాలనీలో పోలీస్ శాఖ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో భాగంగా ఇంటింటికి వెళ్లి పూర్తిగా తనిఖీలు నిర్వహించి, వేరే ప్రాంతాల నుంచి ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఉన్నచో వారి వివరాలు అడిగి తెలుసున్నారు. ఈ తనిఖీలలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సకాలంలో ఓట్లులెక్కించాలి

విశాలాంధ్రబ్యూరో, మచిలీపట్నం : ఓట్లలెక్కింపుపటిష్టవంతంగా నిర్వహించి సకాలంలో ఫలితాలు ప్రకటించుటకు అన్ని చర్యలు తీసుకోవా లని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి జూన్ 4వ తేదీన కృష్ణా విశ్వవిద్యాలయంలో ఓట్ల లెక్కింపు చేపట్టమన్న దృష్ట్యా, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో శనివారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌంటింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ నిర్వహించి ఆయా నియోజకవర్గాలవారీ ఓట్ల లెక్కింపు విధులకు సిబ్బందిని కేటాయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పటిష్టవంతంగా నిర్వహించాలని, ఫలితాలు సకాలంలో ప్రకటించుటకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బందికి జూన్ 2వ తేది ఆదివారం మచిలీపట్నంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వివిధ ప్రదేశాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులకు, స్వతంత్రులకు, వారి పోలింగ్ ఏజెంట్లకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,వీరికిశిక్షణ సమాచారంచేరవేయాలన్నారు.

11-మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సిబ్బందికి జడ్పీ కన్వెన్షన్ హాల్, 71-గన్నవరం నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సిబ్బందికి కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాలులో, 72-గుడివాడ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సిబ్బందికి జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో, 74-పెడన నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సిబ్బందికి స్థానిక లేడీ యాంఫ్లిల్ జూనియర్ కళాశాలలో, 75-మచిలీపట్నం నియోజక వర్గం కౌంటింగ్ సిబ్బందికి స్థానిక నోబుల్ కళాశాల(సైన్స్ బ్లాక్), 76-అవనిగడ్డ నియోజకవర్గం సిబ్బందికి స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్, 77-పామర్రు నియోజకవర్గ సిబ్బందికి స్థానిక నిర్మల హైస్కూల్, 78- పెనమలూరు నియోజకవర్గం కౌంటింగ్ సిబ్బందికి నోబుల్ కళాశాల (లైబ్రరీ బిల్డింగ్) నందు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున కౌంటింగ్ సిబ్బంది ఈ శిక్షణకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఆర్డీవోలు ఎం. వాణి, పి. పద్మావతి, డి. రాజు, పామర్రు రిటర్నింగ్ అధికారి శ్రీదేవి, అవనిగడ్డ రిటర్నింగ్ అధికారి బాలసుబ్రమణ్యం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కట్టుదిట్టమైన చర్యలు

కట్టుదిట్టమైన భద్రత మధ్య జూన్ 4న ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.శనివారం కలెక్టరేట్లో ఎన్నికల మీడియా సెంటర్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు వివరించారు.

కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు.జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు, 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు 14 కౌంటింగ్ టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సిబ్బందిని నియమించి, ఇప్పటికే మొదటి విడత శిక్షణ ఇచ్చినట్లు, జూన్ రెండో తేదీ రెండో విడత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఓట్ల లెక్కింపు కేంద్రంలోనికి మొబైల్స్ అనుమతించమని, మొబైల్ డిపాజిట్ కేంద్రంలో మొబైల్స్ ఉంచవలసి ఉంటుందని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే సార్వభౌములు, ప్రజల తీర్పును గౌరవించాలని, ఫలితాల పట్ల రాజకీయ పక్షాలు సంయమనం పాటించాలని సూచించారు.

ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. 144 సెక్షన్, సెక్షన్ 30 అమల్లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ కె చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ పాల్గొన్నారు.

హింసాత్మక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : కౌంటింగ్ కేంద్రాలవద్దహింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏలూరు రేంజ్ ఐజీపి జీవీజి అశోక్‌కుమార్ అన్నారు. శనివారం కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణంలో ఈనెల నాలుగో తేదీ జరగబోవు కౌంటింగ్ ప్రక్రియకు చేస్తున్న ఏర్పాటులను కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయాంఅస్మితో కలసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల వేదికగా అవాస్తవాలను షేర్ చేసినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలను పోస్ట్ చేసినా, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల వద్ద జనం గుంపులు గుంపులుగా ఉండకుండా ఆ ప్రాంతాన్ని రెడ్ జోన్ గామరియు ఆపరిసరప్రాంతాల్లో అనధికారికంగా డ్రోన్లను ఎగరవేయకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రాన్నినోస్మోకింగ్ జోన్, నోఆల్కహాల్ జోన్ గా పరిగణించడం జరిగిందన్నారు. అలాగేఈరోజుఎగ్జిట్ పోల్స్ రానున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సెన్సిటివ్ ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలు ఏపీఎస్పీ, ఎస్పీఎఫ్ సిబ్బందితో పికెటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రానికి అభ్యర్థులు, ఏజెంట్స్, కౌంటింగ్ సిబ్బందిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియను ప్రజలు ఎవరి ఇళ్ల వద్ద వారే ఉండి టీవీల ద్వారా తెలుసుకోవాలని, రోడ్లపైగుమిగూడటం వంటివి చేయరాదని, రాజకీయపార్టీల నాయకులు, అభ్యర్థులు, పోలీసు వారికి శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని, ఎవరైనా పోలీసువారి ఆదేశాలను మీరితే, వారిపైచట్టప్రకారంచర్యలు తీసుకోవడం జరుగుతుందని, కౌంటింగ్ రోజున ఎవరూ ఎలాంటి హింసాత్మక, మరియునేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని, గొడవలలో చిక్కుకొని కేసుల పాలు కావద్దని హెచ్చరించారు.

మొవ్వ సీడీపీఓగా సుధారాణి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిడిపిఓ గా (పూర్తి అదనపు బాధ్యతలతో) డి. (దోమ తోటి)సుధారాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లాలోనిబంటుమిల్లి ప్రాజెక్టులో అదనపు సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఆమెను మొవ్వ ప్రాజెక్టు ఇన్చార్జిగా నియమించారు. మొవ్వ సిడిపిఓగా విధులు నిర్వహించిన ఈ భానుమతిఈఏడాది ఏప్రిల్ 15 నుంచి దీర్ఘకాలిక సెలవు పెట్టడంతో సుధారాణినినియమించారు. మొవ్వ సిడిపిఓ గా బాధ్యతలు చేపట్టినఆమెను సీనియర్ అసిస్టెంట్ పి రాధాకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ షేక్ ఖాసిం.బి, సూపర్వైజర్స్ ఏనుగు పుణ్యవతి , అబ్దుల్ సలీమున్నీసా, ఏఎస్ కళ్యాణి,సిహెచ్ ఆదిలక్ష్మి, జె. విశ్రాంతమ్మ, డి. మేరీ, టీ. రమా నాగమణి, డీఈవో ఎం రవిశంకర్ కలుసుకొని అభినందనలు తెలిపారు.

ముస్లింల శ్మశానవాటిక అభివృద్ధికి సహకారం : డీఆర్కే

విశాలాంధ్ర-చల్లపల్లి : నారాయణరావు నగర్ లోని ముస్లింల స్మశాన వాటిక అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతిలు తెలిపారు. స్థానిక నారాయణరావు నగర్లోని ముస్లిం స్మశానవాటికను డీఆర్కే దంపతులు పరిశీలించారు. 1996లో కాలనీ ఏర్పడిన సమయంలో స్థలం కేటాయించగా, దాతల సహకారంతో ముస్లింలు అభివృద్ధి చేస్తున్నారు. స్మశానవాటిక పనులను పరిశీలించిన డీఆర్కే దంపతులు అభివృద్ధి పనులపై కమిటీ పెద్దలతో చర్చించారు. స్మశానవాటికలో ఏర్పాటుచేయాల్సిన మౌలిక సౌకర్యాలపై వారితో మాట్లాడారు. ప్రధాన గేటు, నమాజ్ షెడ్ నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని హామీఇచ్చారు. డీఆర్కే దంపతుల ఔదార్యానికి ముస్లింలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గౌసియా మసీదు అధ్యక్షుడు ఎస్ఎంఏ.షరీఫ్, కార్యదర్శి సయ్యద్ మీర్, ఇబ్రహీం, బాజీ, ఖాజావలి, కరీముల్లా, అబ్దుల్ రహీం, హసేన్, జిలానీలు పాల్గొన్నారు.

నేడు కొత్తమాజేరులో మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-చల్లపల్లి : డాక్టర్ కాగిత లక్ష్మీ నరేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామంలో కాగిత వారి ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుండె, మెదడు వ్యాధులతోపాటు జనరల్ మెడిసిన్ విభాగాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించనున్నారు. డాక్టర్ కాగిత కృష్ణచంద్ తోపాటు గుండె, నరముల వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు, డెంటల్ సర్జన్లు శిబిరంలో పాల్గొని సేవలందిస్తారనీ, ఉదయం 10 గంటల నుంచీ మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం జరుగుతుందని తెలిపారు. కొత్తమాజేరు, పాతమాజేరు, భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం, మంగళాపురం, చల్లపల్లి ప్రాంత ప్రజలు ఈ సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.డాక్టర్ కాగిత లక్ష్మీ నరేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామంలో కాగిత వారి ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గుండె, మెదడు వ్యాధులతోపాటు జనరల్ మెడిసిన్ విభాగాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించనున్నారు. డాక్టర్ కాగిత కృష్ణచంద్ తోపాటు గుండె, నరముల వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు, డెంటల్ సర్జన్లు శిబిరంలో పాల్గొని సేవలందిస్తారనీ, ఉదయం 10 గంటల నుంచీ మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం జరుగుతుందని తెలిపారు. కొత్తమాజేరు, పాతమాజేరు, భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం, మంగళాపురం, చల్లపల్లి ప్రాంత ప్రజలు ఈ సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్.

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా నిబంధనలను ఉల్లంఘించి కవ్వింపు చర్యలలో,అల్లర్లలో పాల్గొంటే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పామర్రు సీఐ వి. సుభాకర్ హెచ్చరించారు. ఆయన కూచిపూడి ఎస్సై.టి. శ్రీనివాస్ తో కలిసి పోలీస్ స్టేషన్లోమండలంలోని రౌడీషీటర్లు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బైండోవర్ కేసులలో గల మీరందరూ నిబంధనలు ఉల్లంఘించి క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే శాఖాపరమైనచర్యలు ఉంటాయని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఓట్లలెక్కింపు సందర్భంగా అల్లర్లు సృష్టించి గొడవలకు పాల్పడితే భవిష్యత్తు అంధకారమేనని మందలించారు.

హనుమాన్ చాలీసాను పఠించిన మహిళలు

విశాలాంధ్ర-కూచిపూడి : హనుమాన్ జయంతి సందర్భంగా మొవ్వ మండలం కోసూరు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో కులాలకతీతంగా 50 మందికి పైగా మహిళలు పాల్గొనిహనుమాన్ చాలీసా పఠించారు. ఆ దేవాలయ ధర్మకర్తల మండల అధ్యక్షుడు కోసూరు ఆదినారాయణ రావు పర్యవేక్షణలో గత మండల (40 రోజులు) కాలంగా ప్రతిరోజు చదువుతున్న హనుమాన్ చాలీసా శనివారంతో ముగించారు. ఆ దేవాలయ క్షేత్రపాలకులైన శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధిలో మహిళలు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు సమయానుకూలంగా పఠిస్తూ ముగింపు రోజైన శనివారం 108 సార్లు చదివారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రసాద్ ఆధ్వర్యంలో తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అప్పాలు(బూరెలు)ను నైవేద్యంగా పెట్టి పంపిణీ చేశారు.

70 శాతం పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేసే పెన్షన్లు తొలిరోజు శనివారం సాయంత్రానికి 70% వరకు పూర్తి అయినట్లు ఎండిఓ జి చంద్రశేఖర రావు వెల్లడి చేశారు. అయ్యంకి లో అత్యధికంగా 173 కు 157 మందికి అందచేసి 92.53% నమోదవగాఅతి స్వల్పంగా కోసూరులో 308 మందికి 91కి ముందుకి పంపిణీ చేయటంతో 31.69 శాతంనమోదయినట్లు ఎండిఓ వెల్లడించారు. మండలానికి మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఇచ్చే 2630 పింఛన్లకు 1809 సాయంత్రం ఐదు గంటలకు పంపిణీ జరిగినట్లు వెల్లడించారు. మొవ్వ-1 సచివాలయంలో 125, కూచిపూడి లో 139, కాజ-2 లో 135, మొవ్వ-2 లో 93, భట్లపెనుమర్రు లో 129, మంత్రి పాలెంలో 98, అవురుపూడి లో 116, వేములమడలో 105, చినముత్తేవిలో 78, పెదముత్తేవిలో 110, నిడుమోలులో 98, కాజ-1 లో 119, పెదపూడి సచివాలయంలో 86 పంపిణీ అయినట్లు వివరించారు. మండలంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేసే 2630 పెన్షన్స్ కోసం 69.89లక్షల రూపాయలు విడుదల కాగా సాయంత్రం ఐదు గంటల దాకా పంపిణీ చేసిన 1809 పెన్షన్లకు 43.83 లక్షలు పెన్షన్ దారులకు అందజేసినట్లు వివరించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర-పెడన : ప్రతీ విద్యార్థి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేలా పరిశుభ్రమైన, నాణ్యమైన, రుచికరమైన వంటలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం కృష్ణ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి.మనోహర్ నాయక్ అన్నారు. పెడన మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు శనివారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాబోవు విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక మెనూ నీ రూపొందించారని కుకింగ్ ఏజెన్సీ లు దానికనుగుణంగా వంటలు చేయాలన్నారు.ఇందులో భాగంగా తిరుపతి తాజ్ హోటల్ చెఫ్ లు చేసిన వంటల వీడియోలు కుకింగ్ ఏజెన్సీ లకు ఐ. ఎఫ్. పి ప్యానెల్ ద్వారా చూపించి శిక్షణ ఇచ్చారు. ఎంఈఓ-1 ఎంవీస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులు ఎదిగే వయస్సు కల్గి వుంటారని కావున మంచి పౌష్టిక ఆహారం అందించుట వలన వారి భౌతిక, మానసిక ఆరోగ్యం అభివృద్ధి అవుతుందన్నారు. ఎంఈఓ -2 వై వి హరనాథ్ మాట్లాడుతూ 65 మంది మధ్యాహ్న భోజన ఏజెన్సీ లు ఈ శిక్షణలో పాల్గొన్నారని, మధ్యాహ్న భోజన తయారీపై మహిళలకు పోటీలు నిర్వహించారని ప్రథమ స్థానంలో 5 వ వార్డు ఉర్దూ బాలికల పాఠశాల , ద్వితీయ స్థానంలో ఉప్పలకలవగుంట ప్రాథమిక పాఠశాల, తృతీయ స్థానంలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిలిచాయని , ఆయా కుకింగ్ ఏజెన్సీ లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ శిక్షణకు నందమూరు హైస్కూల్ ఏజెన్సీ కట్టా రాజకుమారి మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన జిల్లా ఆపరేటర్ నరసింహ, మండల ఆపరేటర్ అబ్దుల్ రహీం, మిస్ కో ఆర్డినేటర్ ఎండీ రఫీఉల్లా, సిఆర్ ఎంటి (సి ఆర్ పి)లు, ఐఈఆర్పి పాల్గొన్నారు.

రోహిణి కార్తెలో రోళ్లు పగులుతాయా....?

విశాలాంధ్ర-అవనిగడ్డ : రోహిణి కార్తె అంటే రోళ్ళు పగిలే ఎండలు వేస్తాయని మన పెద్దల నాటి నుండి వస్తున్న నానుడి. రోహిణి కార్తె ఫలితంగా 15 రోజుల పాటు అధిక వేడి గాలులు, తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతూ ఉంటారు. రోహిణి నక్షత్రం చంద్రునికి సంబంధించిన నక్షత్ర రాశిగా పరిగణిస్తుంటారు. సూర్య భగవానుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించినప్పుడు చంద్రుని చల్లదనం తగ్గుతుంది. దీని కారణంగా కొన్ని ప్రదేశాల్లో ఈ సమయంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా తీవ్రమైన వేడి ఉంటుంది. ప్రస్తుతం గత వారం రోజులుగా రోహిణి కార్తె జరుగుతుంది. ఈ రోహిణి నక్షత్రంలోనికి సూర్య భగవానుడు ప్రవేశించినప్పుడు వేడి రోజు రోజుకి పెరుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోహిణి కార్తెలోనే ఎండలకు రోళ్ళు, రోకళ్ళు పగులుతాయని పెద్దలు చెప్పిన విషయం మన మనస్సుల్లో మెదులాడుతూనే ఉంటుంది. వేసవిలో ఉండే ఎండల వేడినే తట్టుకోలేకపోతుంటే, ఇక వేసవిలో చివరి కార్తె అయిన రోహిణి కార్తెలో ఎండలంటే నిప్పుల కొలిమిని తలపిస్తుంటాయి. ప్రతి సంవత్సరం రోహిణి కార్తె ఇంచుమించుగా మే నెల 23 నుండి 25 తేదిలలో ప్రారంభం అయ్యి జూన్ 8 వ తేదితో ముగిసి మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఈ మృగశిర కార్తెలో ఎక్కడ చూసిన పచ్చగా ఉండి ఆ పచ్చబైళ్ళను తిని ముసలి ఎద్దు సైతం రంకెలు వేస్తుందనే నానుడి కూడా ఉంది.

కొనసాగుతున్న వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని గ్రంథాలయ శాఖ అధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. శనివారం మాజీ గ్రంథాలయ ఉద్యోగి అవిర్నినేని వెంకటేశ్వరరావు, సాహితి స్రవంతి నిర్వాహకుడు లంకా సురేంద్రలు విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించి, నీతికథలపై శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహురాలు పి.శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి వెండిహారం బహుకరణ

విశాలాంధ్ర-కృత్తివెన్ను : యండపల్లి - గాంధీనగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానానికి గ్రామానికి చెందిన పిన్నెంటి వీర వెంకట రత్నారావు కుటుంబ సభ్యులు వెండి హారాన్ని బహూకరించారు. ఆంజనేయ జయంతి పురస్కరించుకుని శనివారం ఆలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో వెండి హారాన్ని కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అలంకరించారు. దాదాపు 50 వేల రూపాయల విలువచేసే విలువైన హారాన్ని స్వామివారికి బహూకరించడంతో గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి రామకృష్ణ, తోట నాగరాజు, కునసాని రవి, దాసరి శ్రీనివాస్, బత్తుల నాని, పులగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హనుమత్ జయంతి

విశాలాంధ్ర-కూచిపూడి : హనుమత్ జయంతి వేడుకలుమొవ్వమండలంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో అర్చకుల మంత్రాల నడుమ నిర్వహించారు. ఈ వేడుకలకు శనివారం కూడా కలిసి రావడంతో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ఈ వేడుకలను దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సైతం తిలకించి ఆశీస్సులు పొందారు. కూచిపూడి లోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో క్షేత్రపాలకులైన శ్రీ దాసాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున ఆంజనేయ స్వామికి స్నపన, పంచామృతాలతో అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భాగవతుల వెంకటరమణ, నిరాఘాటం రామచంద్రకార్తికేయ, పెనుమూడి యశ్వంత్ నిర్వహించగా అర్చకులు సతీష్ కుమార్ కొనసాగించారు. అలాగే పెదముత్తేవి శ్రీకృష్ణాశ్రమంలోఈ వేడుకలు నిర్వహించారు. మండలంలోని బార్లపూడి, పెడసనగల్లు, భట్లపెనుమర్రు, చినముత్తేవి, నిడుమోలు , మొవ్వ, కోసూరు, కాజ, పద్దారాయుడు తోట, యద్దనపూడి, మంత్రిపాలెం, వేములమడ, మొవ్వపాలెం, కొండవరం, కూచిపూడి, పెదపూడి, అయ్యంకి, ఆవురుపూడి, పాలంకిపాడు, గూడపాడు, తదితరు ప్రాంతాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలలో పాల్గొన్న మహిళలు పఠించిన హనుమాన్ చాలీసా తో గ్రామాలు మార్మోగాయి.

చల్లపల్లిలో...

శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్లోని శ్రీపంచముఖ అభయాంజనేయస్వామి దేవాలయం, అపార్ట్మెంట్స్ ఎదురుగా శ్రీప్రసన్న భక్తాంజనేయ స్వామి ఆలయం, నారాయణరావునగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. వక్కలగడ్డ, రామానగరం, లక్ష్మీపురం, మంగళాపురం, పురిటిగడ్డ, మాజేరు తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామ వారి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. చల్లపల్లి శ్రీప్రసన్న భక్తాంజనేయస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రామానగరం సెంటరులోని శ్రీఅభయాంజనేయస్వామి వారి ఆలయం వద్ద అన్నసమారాధన చేశారు.

పల్లెల్లో మైక్‌తో పోలీసు ప్రచారం

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఎన్నికల ఫలితాలు దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక సంఘటనలు, వదంతులు, పుకార్లు, నమ్మవద్దని ప్రశాంతత వాతావరణం లో ఉండాలని మైక్ తో అధికారులు ఆదేశాలు ప్రకారం గ్రామాల్లో ప్రచారం చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, వదంతులు సృష్టించడం, పుకార్లు వ్యాప్తిచేయడం లాంటి వి చేస్తే పోలీసు యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని పదిమంది కలిసి తిరగటం చేయరాదని మండలం మొత్తం 144 వ సెక్షన్ అమలులో ఉన్నదని ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో పఠన సామర్థ్యం కై సాధన

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించడానికే కథలు చదివించడం, చదివి వినిపించడం జరుగుతుందని గుడ్లవల్లేరు శాఖ గ్రంథాలయ అధికారిణి టి. వాణి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో ప్రతిరోజూ గ్రంథాలయంలోని నీతి కథల పుస్తకాలను, చారిత్రాత్మక విజయాలు సాధించిన గొప్ప గొప్ప వీరుల కథలను చదివించి వాటిలోని నీతిని, ఆ పాత్రలలోని తెలివితేటలు, సమయస్ఫూర్తి నేర్పిస్తూ పుస్తక పఠనం పై విద్యార్థులకు పట్టు కల్పిస్తున్నారు.

హనుమత్ జయంతి

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడిలో శ్రీ ఆంజనేయస్వామి మందిరము నందు హనుమత్ జయంతి కార్యక్రమం శనివారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ వ్యవస్థాపకులు కొప్పు రావూరి లక్ష్మోజి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం గం8:00ల నుండి గణపతి పూజ, పుణ్యహవాసన, రక్షాబంధన, నవగ్రహ మండపారాధన, అఖండ దీపారాధన, కలశస్థాపన, స్వామివారికి సహస్ర నాగవల్లి, దళార్చన, సింధురార్చన, పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అత్యధికంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించిన పిదప గ్రామంలో స్వామివారిని భక్తిశ్రద్ధలతో గ్రామ వీధులలో ఊరోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, తదితర భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే

'కలుషిత నీటి కాటు'

- మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి
- డయేరియా బాధితులకు ఉచితంగా చికిత్స అందించాలి
- తక్షణమే పాడైపోయిన పైపులైన్లు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలి : సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే కృష్ణమ్మ చెంతనే ఉన్నా విజయవాడ నగర ప్రజలు తాగునీటి కోసం అల్లాడాల్సిన దుస్థితి వచ్చిందని, కలుషిత నీటి కాటుకు బలికావల్సి వచ్చిందని, వందలాదిమంది డయేరియా బారినపడాల్సిన దయనీయ పరిస్థితి తలెత్తిందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. కలుషిత నీరు తాగి మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే నగరపాలక సంస్థ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, డయేరియా బారినపడిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా చికిత్స అందించాలని ఆయన డిమాండ్ చేశారు. జి.కోటేశ్వరరావు శనివారం వన్ టౌన్ లెనిన్ భవన్ లో విలేకరుతో మాట్లాడారు. 'నగరంలో వేసవికి ముందే తాగునీ ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ తరఫున నగర పాలక సంస్థ అధికారులు, మేయర్, ప్రజాప్రతినిధులను కోరాం. స్వయంగా మేయర్ డివిషన్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. కొండ ప్రాంత ప్రజలు తాగునీటికోసం అల్లాడుతున్నారు. పైపులైన్ల కోసం గోతులు తవ్వి వదిలేశారు. అయినా పట్టించుకోలేదు. నగరంలో చాలాకాలం కిందట ఏర్పాటు చేసిన పైపులైన్లు తప్పు పట్టి లీకవుతున్నాయి. పైపులైన్లు సైడుకాలువలు, డ్రైయిన్లలో ఉండటం వల్ల నీరుకలుషితమయ్యే ప్రమాదం ఉందని మేం ముందుగానే హెచ్చరిస్తూ ఉన్నాం. అధికారులు నిర్లక్ష్యంగా లీకైన పైపులకు రబ్బరు ట్యూబులతో మరమ్మతులు చేస్తున్నారు. దీనివల్ల నీరు కలుషితం అవుతోంది. ఈ విధంగానే మొగల్రాజపురం ప్రాంతంలో కలుషితనీరు కారణంగా నలుగురు మరణించారు. వందలాదిమంది డయేరియాబారిన పడ్డారు. ఇందుకు పూర్తిగా కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కళ్లు తెరిచి దెబ్బతిన్న పైపులైన్లను తొలగించి కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలి. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. లేకపోతే సీపీఐ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతుంది' అని జి.కోటేశ్వరరావు చెప్పారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి లంక దుర్గారావు పాల్గొన్నారు.

వడదెబ్బకు ఇద్దరి మృతి

కంచడం వీరమ్మ, చొప్పరపు నారాయణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో వడదెబ్బ కారణంగా ఇరువురు దుర్మరణం పాలయ్యారు. మృతుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన కంచడం వీరమ్మ(73) ఎండ తీవ్రత తాళలేక శుక్రవారం సాయంత్రం అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు వైద్యసేవలందించే ప్రయత్నం చేస్తుండగానే మరణించారు. స్థానిక బందీలదొడ్డి బజారుకు చెందిన చొప్పరపు నారాయణ గతంలో లారీడ్రైవర్‌గా పనిచేశారు. కొంతకాలం క్రితం పక్షవాతానికి గురవ్వటంతో మామిడితోటల కాపలా పనులకు వెళుతున్నారు. ఈ క్రమంలో ఎండకు తాళలేక శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురై, కొద్దిసేపటికే మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. స్థానిక జనసేన, టీడీపీ కార్యకర్తలు ఆయా కుటుంబాలను కలసి పరామర్శించగా, పేద కుటుంబాలు కావటంతో స్థానిక లలిత సూపర్‌బజారు యజమాని రామకృష్ణ కొంతమొత్తం ఆర్థికసాయం అందజేశారు.

కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలోని నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ ను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో జిల్లా సీపీ పిహెచ్ డి. రామకృష్ణ పరిశీలించారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలలో మూడు అంచెల విధానంతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన అన్నారు. 4వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, విమర్శలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా పకడ్బందీగా పటిష్ట ప్రణాళికతో ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లను ఉన్నతాధికారులతో కలిసి శనివారం కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు భద్రతా చర్యలపై అధికారులకు పలు సలహాలు సూచనలిచ్చారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్, కంట్రోల్ రూమ్ లలోని పరికరాలను పరిశీలించి, సి.సి.కెమెరాలు, డైయల్ 100 అండ్ 112 ల, ఫాల్కాన్ చెరువా వాహనాల పనితీరు గురించి అక్కడ విధులలో ఉన్న అధికారులను అడిగితెలుసుకుని, ఇంకా మెరుగైన సేవలు పొందడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు సలహాలను అందించారు.

కలుషిత నీటి కాటుకు బలైన వారి కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలి

వైద్య చికిత్స పొందుతున్న వారికి రూ. 1లక్ష ప్రకటించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కలుషిత నీటి కాటుకు బలైన వారి కుటుంబాలకు రూ.25లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, వైద్య చికిత్స పొందుతన్న వారికి రూ. 1లక్ష ఇవ్వాలని సీపీఐ నేతలు నగర కార్యదర్శి వర్గ సభ్యులు అప్పురబొతు రాము, 7వ డివిజన్ సీపీఐ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు, డివిజన్ మహిళా సమాఖ్య కార్యదర్శి శాంత, అధ్యక్షులు పాపలు డిమాండ్ చేశారు. కలుషిత నీటి కారణంగా బలైన మొగల్రాజపురంకు చెందిన శిఖా ఇందిరా, వల్లూరి దుర్గారావు, కాకర్లమూడి ఇందిర, ఇడుపుల కళ్యాణ్, మెట్టు అంజమ్మ మృతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారిని ఆదుకోవాలన్నారు. తక్షణమే సురక్షిత కృష్ణా జలాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత పైపులైన్‌లను తొలగించి కొత్త పైప్‌లైన్లకు శ్రీకారం చుట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు చూడాలన్నారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో మంచినీరు అందక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. సురక్షితమైన మంచినీరు అందించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని చెప్పారు. లేని పక్షంలో జూన్ 4వతేదీన తరువాత సీపీఐ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతుందని హెచ్చరించారు.

మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తిద్దాం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో గత 9 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీమతి అమరావతి ఈవెంట్‌కు బెస్ట్ ఈవెంట్ అవార్డు దక్కించుకుందని తేజస్ ఎలైట్ ఈవెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ చౌదరి తెలిపారు. ప్రపంచ ఈవెంట్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని హెూటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును తనకు అందచేశారని ప్రదీప్ చౌదరి ప్రకటనలో తెలియజేశారు. పెళ్ళి అయిన మహిళల్లో ఉన్న ప్రతిభ,సృజనాత్మక శక్తిని గుర్తించి వారిలోని ప్రతిభను బయటి ప్రపంచానికి తెలియజేసేందుకు గత 9 సంవత్సరాలుగా శ్రీమతి అమరావతి పేరుతో సాంప్రదాయ దుస్తుల ఫ్యాషన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ షోలో భాగంగా మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు వివిధ పోటీలను నిర్వహించి పలు విభాగాల్లో శ్రీమతి అమరావతి టైటిల్‌ను విజేతలకు అందచేశామని వివరించారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి విశేషమైన స్పందన వచ్చిందని పేర్కొన్నారు. మహిళల నుంచి అంత ఆదరణ పొందిన శ్రీమతి అమరావతి ఫ్యాషన్‌షోను గుర్తించి బెస్ట్ ఈవెంట్‌గా అవార్డు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ప్రదీప్ తెలియజేశారు. తెలంగాణా ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ప్రతిన్యిధులు రాజా, వందన అతిధులుగా హాజరై ఈ అవార్డును తనకు అందచేశారని ఆయన వివరించారు.

విద్యార్థులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: బాలబాట కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఇందిరానగర్ ప్రాంతంలోని విద్యార్థులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలబాట డైరెక్టర్ సత్యవాణి మాట్లాడుతూ, విద్యలో వెనుకబడిన, బడి మానిన ప్రభుత్వ విద్యాసం స్థలకు చెందిన విద్యార్థులను తమ సంస్థ గుర్తించి, విద్య ప్రాధాన్యత వివరించి, కొనసాగేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు ఏసీవో కొప్పుల చైతన్యకుమారి, ఉపాధ్యాయుడు రామరాజు, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో తొలిసారిగా పీవీఆర్ ఐనాక్స్

విశాలాంధ్ర-మచిలీపట్నం : భారతదేశంలో అతి పెద్ద, అత్యంత ప్రీమియం సినిమా ఎగ్జిబిటర్ అయిన పీవీఆర్ ఐనాక్స్ ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం నగరంలో గల వరం సెంట్రల్ మాల్‌లో తమ మొట్టమొదటి మల్టీప్లెక్స్ ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 872 మంది ప్రేక్షకులు పట్టే సామర్థ్యం ఉన్న ఈ థియేటర్ పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ వారు విలీనం అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేస్తున్న మొట్టమొదటిది కావడం విశేషమన్నారు. పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజిలీ మాట్లాడుతూ మత్స్యకార పట్టణమైన మచిలీపట్నం ఒక చైతన్యవంతమైన, సాంస్కృతికంగా సుసంపన్నమైన నగరమన్నారు. మచిలీపట్నం నగరంలోని మొట్టమొదటి మూడు స్క్రీన్ల మల్టీప్లెక్స్ ను వరం సెంట్రల్ మాల్ లో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. పీవీఆర్ ఐనాక్స్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచ స్థాయి వాతావరణం, విలాసవంతమైన సౌకర్యం, ఉత్తేజకరమైన శ్రేణి ఆహార పానీయాలతో మార్కెట్లలో వినోదానికి విస్తృత అందుబాటుకు మేము మార్గం సుగమం చేస్తున్నామనీ అని పీవీఆర్ ఐనాక్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ సంజీవ్ కుమార్ బిజిలీ తెలిపారు.

రాష్ట్రంలో యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ డ్రైవ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): యూనివర్సల్ సోంపో, రాష్ట్రంలో బీమా విస్తరణ, అవగాహనను పెంపొందించడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. 2047 నాటికి అందరికీ బీమాను సాధించాలనే ఐఆర్డీఏఐ లక్ష్యంతో సమలేఖనం చేయబడిన దృష్టితో, యూనివర్సల్ సోంపో వివిధ రంగాలలో బీమా కవరేజీని ప్రోత్సహించడానికి ప్రభావవంతమైన కార్యకలాపాలను ప్రారంభించింది. మారుతీ సుజుకి ఇన్సూరెన్స్ బ్రోకింగ్ భాగస్వామ్యంతో, యూనివర్సల్ సోంపో ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత వాహన చెకప్‌లను అందించే సరికొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. 'సురక్షిత రేపటి కోసం ఈరోజే బీమా చేయండి' అనే థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, ఊహించని ప్రమాదాలను తగ్గించడంలో బీమా ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తుంది.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): జయహెూ విజయవాడ రెసిడెన్స్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఏలూరు రోడ్డు రామమందిరం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి క్లబ్ గవర్నర్ హాజరత్ గుప్తా, జెవి. రెడ్డి మజ్జిగ పంపిణీ చేశారు. దాతలు వైవీ. రావు, చైతన్య, కే. సుజన, కే. వీణలు. అలాగే పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు పంపిణీ చేశారు. వృధాశ్రమనికి బియ్యం బస్తాలు, దుప్పట్లు, ఇచ్చారు.40 రోజులుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగిందని విజయవంతంగా ముగిసింది. జేవిఆర్ హెచ్ హెచ్ సభ్యులు డాక్టర్ విఎస్సాన్ రెడ్డి, విన్స్ హాస్పటల్ డాక్టర్ పీ. రామకృష్ణ తమ వంతు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కే. మా ర్కండేయులు, రాజు, దివాకర్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సేకరణ

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్, అనేది భారత దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ సంస్థ(ఎన్బిఎఫ్సి-ఏంఎఫ్ఐ), ఇది సూరక్షితమిన బాండ్స్ సామాజిక జారీ ద్వారా వెయ్యి కోట్లు సేకరించనుందని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఎండీ, సీఈవో వెంకటేష్ తెలిపారు. మూలధన వృద్ధి, వ్యాపార ఎదుగుదల కోసం ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బాండ్స్ 10.50 శాతం ఆఫర్ చేస్తున్నాయన్నారు. అధిక సంరక్షణ అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జారీ సోమవారం, జూన్ 3, 2024 న మొదలవుతుందని, జూన్ 14 , 2024 శుక్రవారం ముగుస్తుందని తెలిపారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ రూ. 800 కోట్ల వరకు (మొత్తం రూ. 1,000 కోట్లకు) ఓవర్-సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకోవడానికి గ్రీన్-షూ ఎంపికతో కలిపి రూ. 200 కోట్లకు బాండ్లను జారీ చేస్తుందన్నారు. 60 నెలల కాలవ్యవధికి సంవత్సరానికి 10.50 శాతం అత్యధిక కూపన్ రేటును అందిస్తాయన్నారు. ఎన్సీడీ 24 నెలలు, 36 నెలలు, 60 నెలల కాల వ్యవధిలో అందుబాటులో ఉంటుందన్నారు. వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ ప్రతి సిరీస్‌కు నెలవారీ, వార్షిక ప్రాతిపదికన అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫండ్స్ క్రెడిట్ డిమాండ్ ని అలాంటి వినియోగదారుల నుంచి వ్యాపార ఎదుగుదల ని పెంచడానికి వాడుతున్నారని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ యొక్క ఎం డి మరియు సీ ఈ వొ మిస్టర్ వెంకటేష్ అన్నారు.మిస్టర్ వెంకటరామన్ అదనపు డైరెక్టర్(ఏక్సిక్యూటివ్ గా కాకుండా) చరారు, డాక్టర్ చింతల మరియు మిస్టర్ నన్నయ్య అదనపు డైరెక్టర్(పని చేయని వ్యక్తిగత) గా చేరారు.ప్రస్తుతం ఆ బోర్డ్ లో ఆరుగురు సంహయులు ఉన్నారు.

మేడూరులో హనుమత్ జయంతి

విశాలాంధ్ర-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గంపలగూడెం మండలం మేడూరు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రీ వీరాంజనేయ స్వామి జన్మదినోత్సవ వేడుకలను కనులవిందుగా నిర్వహించారు. ముందుగా వీరాంజనేయ స్వామికి పంచామృతాలు, నవఫల రసాలు, 108 బిందెల జలంతో అభిషేకం ,భక్తుల స్వామి నామస్మరణల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. తదుపరి వీరాంజనేయ స్వామికి విశేషాలంకరణ, తమలపాకులతో అర్చన చేశారు. భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రామకృష్ణ, ఆలయ మేనేజర్ జె. వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని గోసవీడు తదితర గ్రామాల్లో హనుమాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో సేంద్రీయ సాగు విజయవంతం

- రిటైర్డ్ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రామచంద్రం

విశాలాంధ్ర-గుంటూరు : సమగ్ర యాజమాన్య పద్ధతులతోనే సేంద్రీ య సాగు విజయవంతం అవుతుం దని రిటైర్డ్ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామచంద్రం పేర్కొన్నారు. పెరుగుతున్న ప్రజల ఆహార అవసరాలను తీర్చే లక్ష్యంతో వ్యవసాయంలో రసాయనాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రసాయ నాలు వచ్చిన కొత్తలో రైతులు వీటిపై మక్కువ చూపేవారు కాదని, శాస్త్రవేత్తలు బలవంతంగా కొంతమంది రైతుల పొలాలలో ప్రయోగాత్మకంగా రసాయనా లను వినియోగించి చూడగా ఆ పంటలు ఆశాజనకంగా కన్పించడం జరగడం తో రైతులు మెల్లమెల్లగా రసాయనాలకు అలవాటు పడి నేటికి విచక్షణా రహితంగా తమ వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించడం జరుగుతు ందన్నారు. రాబోయే రెండు రోజులలో తేనెటీగల పెంపకం, బిస్కెట్లు, టమా ట సాను, చిరుధాన్యాలతో వంటకాలు లాంటి వాటిని ప్రత్యక్షంగా చూపించ డంతో పాటు రైతుల పంటలకు విలువ జోడిరపుపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో డీపీఎం కె.రాజకుమారి, సేంద్రియ రైతు శివ నాగమల్లేశ్వర రావు, రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కూటమి గెలుపును ఎవ్వరూ ఆపలేరు

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపును ఎవ్వరూ ఆపలేరని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అరండల్‌పేటలో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాబోతున్నట్టు వైసీపీ చేసుకుంటున్న ప్రచారాలన్నీ అవాస్తవాలేనని అన్నారు. కూటమి గెలవండ ఖాయం..చంద్రబాబు ముఖ్యమంత్రి పక్కా అని అన్నారు. ఈ సమావేశంలో గోళ్ళ ప్రభాకర్, నాయుడు ఓంకార్, బొబ్బిలి రామారావు, మేళం సైదయ్య, గుడిమెట్ల దయారత్నం, మన్నవ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ సాధనే లక్ష్యం : కేసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సమస్త జీవన రంగాలలో అణగారిన వర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు, తమ జనాభా దామాషా మేరకు వాటా కోటాలను కేటాయించి, ఉన్నత వర్గాలతో సమాన స్థాయిలో అభివృద్ధి చెందేలా, అన్ని వర్గాల సాధికారతకు కృషి చేయడమే సామాజిక న్యాయ మంటూ, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏవో కొన్ని పదవులు కొద్దిమంది అట్టడుగు వర్గ నాయకులకిచ్చి, కొద్దిపాటి లబ్ధిని చేకూర్చే సంక్షేమ పథకాలను అమలు జరిపినంత మాత్రానే అణగారిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించినట్లుగా భావించరాదన్నారు.పలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, పెద్ద పెద్ద భవంతులతో మహానగరాలను నిర్మించినంత మాత్రాన పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరిగినట్లుగా భావించరాదన్నారు. అందుకే మహాత్మ జ్యోతిబా పూలే, అంబేద్కర్‌ల ఆలోచనల మేరకు" సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా " బీసీలు, మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలం దరినీ కలుపుకొని, ఐక్యంగా ఉద్యమిద్దామని శంకర రావు పిలుపునిచ్చారు.

ఏబీ వెంకటేశ్వరరావు పదవీ విరమణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేధింపులకు.. కక్ష సాధింపులకు గురై రెండుసార్లు సస్పెన్షన్‌ను ఎదుర్కొని న్యాయపోరాటంలో విజయం సాధించి తిరిగి యూనిఫారం పదవిలో పదవీ విరమణ చేసిన డీజీపీ కేడర్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినందించారు. జూన్ 1వ తేదీన విజయవాడలోని ఏబీ వెంకటేశ్వరరావు స్వగృహానికి వెళ్లి శాలువ పుష్పమాలతో శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఏబీ శేష జీవితం ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. వైకాపా ప్రభుత్వం గత ఐదు సంవత్సర కాలంలో విద్వేష రాజకీయాలను ప్రోత్సహించిందని, ప్రత్యర్థులను వెంటాడి, వేటాడే తత్వాన్ని కలిగి ఉందన్నారు. ఒకవైపు అవినీతిపరులను ప్రోత్సహిస్తూ మరోవైపు నిజాయితీ పరులను పాలనకు దూరంగా ఉంచటం వైసీపీ పాలన నైజంగా మారిందని ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పని చేస్తున్న పౌర సంస్థలన్నీటిని సమన్వయపరచి రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారంలో ఏబీ వెంకటేశ్వరరావు కీలక భూమిక వహించారని లక్ష్మణరెడ్డి కోరారు.

గ్రూప్-2 మెయిన్స్‌కు ఉచిత ఆన్‌లైన్ తరగతులు

విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ బీఏ(ఐ.ఏ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో ఇటీవల గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షకు ఆన్‌లైనులో ఉచితంగా రెండు నెలల పాటు శిక్షణా కార్యక్రమం జరిగిన విషయం అందరికీ తెలిసిందేనని వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారధి అన్నారు. శనివారం ఆయన గ్రూప్-2 మెయిన్సుకు కూడా ఉచితంగా ఆన్లైను లో శిక్షణా తరగతులకు సంభందించిన పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ కెఎల్ యులో విద్యాభ్యాసం పూర్తి చేసిన వారితో పాటు ఆయా కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసి గ్రూప్-2కు సిద్ధపడుతున్న వారందరికీ తమ యూనివర్శిటీలో ఆన్‌లైన్ పద్ధతిలో ఉచితంగా శిక్షనా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ వలన లబ్ధిపొందిన విద్యార్థుల అభ్యర్థన మేరకు మళ్లీ గ్రూప్-2 మెయిన్సుకు కూడా ఉచితంగా ఆన్లైనులో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని కెఎల్ మేనేజిమెంటు నిర్ణయించినట్లు ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తెలియజేశారు. జూన్ 1 నుండి జులై 20 వరకు ఈ శిక్షణా తరగతులను నిర్వహిస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, డాక్టర్ కుర్రా రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విభాగాధిపతి డాక్టర్ శివనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫలితాలపై ఉత్కంఠ

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాలు విడుదలే తరువాయి. ఎన్నికల ఫలితాలకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో రాజకీయ పార్టీల నాయకులలో ఫలితాలపై ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. పదిమంది చేరిన చోట ఎన్నికల ఫలితాలపై చర్చ జరుగుతుంది. ఎగ్జిట్ పోల్స్ సైతం తమకు అనుకూలంగా ఉంటాయని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ప్రధానంగా టీడీపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ఇండిపెండెంట్‌ల ప్రభావం ఏ మేరకు ఉంది. వారి ప్రభావం తమకు లాభాన్ని, నష్టాన్ని చేకూరుస్తాయా అనే భావనలో అభ్యర్థులు ఉన్నారు. నియోజకవర్గంలో 1,81,60 మూడు ఓట్లుపోలయ్యాయి. మండలాల వారీగా లెక్కలు తీస్తున్నారు. ఫలానా మండలంలో తమకు ఎక్కువ ఓట్లు వస్తాయని, పలాన గ్రామంలో తమకు అధిక సంఖ్యలో ఓట్లు పెరుగుతాయి అనే అంచనాలతో అభ్యర్థులు ఉన్నారు. ఇప్పటికే జోరుగా బెట్టింగులు జరిగాయి. నగదు, భూములు, ప్లాట్లు, బంగారంతో పాటు, ఆస్తులు సైతం బెట్టింగ్‌ల్లో పెట్టారు. ఇవన్నీ గుట్ట తప్పుడు కాకుండా జరుగుతున్నాయి. ఫలితాలకు సమయం దగ్గర పడుతుండటంతో అభ్యర్థులలో నరాలు తెగే ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఫలితాల ప్రభావం ఎలా ఉందో వేచి చూద్దాం.

ఉత్కర్ష్ ఎస్ఎఫ్బీ నూతన అవుట్‌లెట్ ప్రారంభం

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఉత్కర్ష్ ఎస్ ఎఫ్ బి ఎల్) జార?ండ్, రాంచీలోని ఖుంటిలో బ్యాంక్ యొక్క 900వ అవుట్‌లెట్ ను ప్రారంభించినట్టు ఆ సంస్థ డైరెక్టర్ గోవింద్ సింగ్ తెలిపారు.తమ బ్యాంకు విస్తృత విస్తరణలో భాగంగా బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ అంతటా నూతనంగా ప్రారంభించిన ఏడు కొత్త అవుట్‌లెట్‌లుఉన్నాయన్నారు. దీనితో బ్యాంక్ ఇప్పుడు జార?ండ్‌లో 81 బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లను, దేశవ్యాప్తంగా మొత్తం 903 అవుట్‌లెట్‌లను నిర్వహిస్తోందన్నారు. జారండ్ రాంచీలోని కుంతీ కస్టమర్‌లు ఇప్పుడు బ్యాంక్ ఉత్పత్తులు సేవల యొక్క విస్తృత శ్రేణికి ప్రాప్యతను కలిగి ఉంటారన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో పొదుపు ఖాతాలు, కరెంట్ ఖాతాలు, స్థిర డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, గృహ రుణాలు, వ్యాపార రుణాలు, ఆస్తిపై రుణాలు, క్రెడిట్, బీమా పెట్టుబడి ఉత్పత్తులు వంటి వివిధ రుణ ఉత్పత్తులు ఉన్నాయన్నారు. బ్యాంక్ యొక్క విస్తృతమైన అవస్థాపన, డిజిటల్ బ్యాంకింగ్ సామర్థ్యాలు ఏటీఎం నెట్‌వర్క్ సమీకృత కస్టమర్ సేవను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

కేబీఎన్ అధ్యాపకుడు విజయబాబుకు డాక్టరేట్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ విభాగ అధ్యాపకులు టెక్కెం విజయబాబుకు ద్రవిడన్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు తెలిపారు. ఏపీ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లోని పలు అంశాలపై సమర్పించిన పరిశోధనా పత్రానికి డాక్టరేట్‌ను ప్రకటించినట్లు పేర్కొన్నారు. విజయబాబు కాకరపర్తి భావనారాయణ కళాశాలలో పలు హెూదాల్లో పని చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యనిర్వహక వర్గం విజయబాబును అభినందించారు.

CORRECTION IN DATE OF BIRTH

I, **SUB MAJ T S R Brahmeswara Rao,** S/o. T. Raghavulu residing at Flat No. 102, Neelagiri Block, Prakruti Vihar Apartment, Narayanapuram Colony, Poranki, Vijayawada Rural, Krishna District, A.P. -521137. I am serving in **Indian Army (No.JC-339973L)** I declare that my wife name is **T.KALYANI** and her Date of Birth was wrongly mentioned in my service record as **21-04-1981 insted of 02-04-1983** Correct date of birth is known as **02-04-1983.** This is for general information

CHANGE OF NAME

I, KANTHAMMA PENTYALA (Old Name) D/o Ramanjaneyulu Alias Anjaneyulu Pentyala now residing at H.No.21, Road No.6, STBL Colony, LV Gardens,Tadigadapa 521137, Krishna District, AP. I have changed my Name after marriage to **KAVITHA MUDDANA (New Name) W/o. SRINIVASA RAO MUDDANA.** Hence forth,I will be known as **KAVITHA MUDDANA**